క్లుప్తంగా

విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం: మండలంలోని ఆర్‌డబ్ల్యూఎస్, పర్ణశాల ఫీడర్ల పరిధిలోని పర్ణశాల ఇన్‌టేక్ వెల్, పర్ణశాల గ్రామానికి విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి మోహన్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీరామ నవమి ఉత్సవాలు దృష్టిలో పెట్టుకుని విద్యుత్ లైన్ మరమ్మతుల పనుల్లో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపివేసి పనులను నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

ఆలయంలో అన్నదానం

మణుగూరురూరల్: మండలంలోని సమితిసింగారం గ్రామపంచాయతీ సాయినగర్‌లో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయంలో సాయిబాబాకు గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అన్నదాత భోగవరపు మురహరిరావు అండ్ బ్రదర్స్ వారి కుటుంబాల సమేతంగా సాయినాథుడిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్నదాతలను ఆలయకమిటీ సభ్యుడు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దోసపాటి నాగేశ్వరరావు, సీహెచ్ బాలకేశవరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న, సాయి సేవకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల నివాళి

దమ్మపేట: మండలంలోని నాచారం గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సమీప బంధువు అయిన గూడపాటి భద్రయ్య దశదిన కర్మకు, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట బంధువులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే

చర్లరూరల్: మండలంలో మళ్లీ వైరల్ జ్వరాలు సోకుతున్న సమయంలో సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సత్యనారాయణపురం, ఆర్.కొత్తగూడెం కాలనీ, జంగాలపల్లి, బూరుగుపాడు గ్రామాల్లో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామాల్లో జ్వరాలు ఉన్నవారి రక్తన మూనాలను సేకరించి వారికి కావలసిన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో డీపీ ఎంఓ సీవీ సత్యనారాయణ, హెచ్‌ఈఓ బాబూరావు, హెల్త్ అసిస్టెంట్లు వేణు, సుజాత, ముత్తమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం

అశ్వారావుపేట(ములకలపల్లి): రైతు సమస్యల పరిష్కారమే అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) లక్ష్యమని తెలంగాణా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఊకంటి రవికుమార్ అన్నారు. ఏఐకేస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ములకలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. వలస పాలనకు, భూస్వామ్య పీడనకు, వడ్డీవ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా 1936 ఏప్రియల్ 11న ఏఐకేఎస్ ఆవిర్భవించిందని అన్నారు. తొలుత సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. వర్సా శ్రీరాములు, గడ్డం వెంకటేశ్వర్లు. కుర్సం ముత్యాలు, అమర్‌నాథ్, బీబినేని గడ్డయ్య పాల్గొన్నారు.

విచారణ చేపట్టాలి

దుమ్ముగూడెం: మండలంలోని చెరుపెల్లి, మారాయిగూడెం, భీమవరం, రామచంద్రునిపేట గ్రామాలకు చెందిన గిరిజనుల భూములు ఇతరులకి ఎలా వెళ్లాయని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ అనుబంధ సంఘం ప్రగతిశీల రైతు సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం ప్రశ్నించారు. గురువారం చెరుపల్లి గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అధికారులు వెంటనే విచారణ చేపట్టిభూములను గిరిజనులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయన్న, నారాయణ, శంకర్, వెంకటేశ్వర్లు, శీను తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

భద్రాచలం(భద్రాచలంటౌన్): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లోని సాయిబాబా మందిరం వద్ద గురువారం చలివేద్రాన్ని ప్రారంభించారు. ఆలయంలో చలివేంద్రంతో పాటు మూగజీవల కోరకు నీటి తొట్టిని ఏర్పాటు చేసిన్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. అలాగే ప్రతీ వారం ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి రావులపల్లి వెంకటరమణ కుమారి, ఎస్‌వీవీ రాజేశ్వరిలు రూ.21 వేలు విరాళంగా అందించారు. కుంచాల రమేష్, యశోద రాంబాబు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్


కరకగూడెం: శుభాకాంక్షలు చెబుతున్న కోఆప్షన్ సభ్యుడు సోందుపాషా

నెల రోజుల ఉపవాసాల అనంతరం నెలవంక కనిపించడంతో ముస్లింలు గురువారం రంజాన్ పండుగ జరుపుకున్నారు. ముస్లింలు ఆయా ప్రాంతాల్లో ఈద్గాలకు చేరుకుని నమాజ్ చేశారు. ఇమామ్‌ను అనుసరించి పఠించారు. నమాజ్ అనంతరం అన్ని వర్గాల వారు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని, మరణించిన వారికి అల్లాహ్ అనుగ్రహం లభించాలని వేడుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్


అశ్వారావుపేట: ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు


కరకగూడెం: పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటున్న చిన్నారులు


మణుగూరురూరల్: ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


దమ్మపేట: ఈద్గాలో ప్రార్థనలకు హాజరైన ముస్లింలు


అశ్వాపురం: మండల కోఆప్షన్ సభ్యుడు ఖధీర్ నివాసంలో ఎంపీపీ సుజాత, తదితరులు


భద్రాచలం(భద్రాచలంటౌన్): ఈద్గా వద్ద ప్రార్థన చేస్తున్న ముస్లింలు


మణుగూరుటౌన్: కూనవరం ఈద్గా వద్ద ప్రార్థనల్లో ముస్లింలు


గుండాల: మర్కోడులో దుస్తులు పంపిణీ..


అశ్వారావుపేటరూరల్: ఈద్గాలో ప్రార్థనలు..


అశ్వారావుపేట(ములకలపల్లి): ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రజాప్రతినిధులు


అన్నపురెడ్డిపల్లి: ఈద్గాలో నమాజ్ చేస్తున్న ముస్లింలు


దుమ్ముగూడెం: లక్ష్మీనగరం మసీద్‌లో..


అశ్వాపురం: అమ్మగారిపల్లిలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న సీఐ అశోక్‌రెడ్డి


చండ్రుగొండ: ఈద్‌గాహ్ వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు


బూర్గంపాడు: పాతగొమ్మూరు ఈద్గా వద్ద ప్రార్థన చేస్తున్న ముస్లింలు


చర్లలోని ఈద్గా వద్ద..


కరకగూడెం: జామా మసీద్‌లో శాంతి సందేశం ఇస్తున్న మతపెద్ద

జాతరలో అభ్యంతరకర నృత్యాలు

అశ్వారావుపేట: మండల పరిధిలోని వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ జాతర బుధవారం రాత్రితో ముగిసింది. కాగా జాతర ఆఖరి రాత్రి ఏటా నిర్వహించే మాదిరిగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కాగా రెండు దశాబ్దాల క్రితం వరకు రికార్డింగ్ డాన్స్‌లు ప్రదర్శించే సంస్కృతి ఉండగా.. దేవాదాయ శాఖకు ఆలయ నిర్వాహణ బదలాయించడంతో అశ్లీల నృత్యాల జోరు తగ్గుముఖం పట్టింది. కానీ బుధవారం రాత్రి నిర్వహించిన నృత్యాలు, పాటలు, రంగు రంగుల డిస్కో లైట్లు క్లబ్బును తలపించేలా ఉన్నాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సమేతంగా అమ్మవారి జాతరకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. రికార్డింగ్ డాన్స్‌ల సంస్కృతి నుంచి దేవాదాయశాఖ సిబ్బంది దూరంగా ఉండాలని కోరుతున్నారు. కాగా ఆలయ సిబ్బందిని డమ్మీలు చేసి అధికార పార్టీ నాయకులు కొందరు జాతర నిర్వహణ బాధ్యతలు పరోక్షంగా నిర్వహించినట్లు తెలుస్తోంది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా.. రాజకీయ నాయకుల జోక్యాన్ని అధికారులు ప్రోత్సహించడం విమర్శలకు దారితీస్తోంది. చివరకు జాతరకు అధికార పార్టీ నాయకులే నిర్వాహకులన్నట్టు వ్యవహరించడం భక్తుల్లో అసంతృప్తి నెలకొంటోంది. బాణాసంచా ఆఖరి రోజున వెలిగించడం ఇక్కడ ఆనవాయితీ. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి చెందిన జూపల్లి ప్రమోద్ బాణాసంచా వెలిగించారు. దీనిబట్టి ఇందులో అధికార పార్టీ నాయకుల దర్పం ఉండొచ్చని భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జాతర నిర్వహణ, ఆదాయ వ్యయాలు, సౌకర్యాల కల్పనపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించాలని కోరుతున్నారు. ఈవిషయాలపై ఆలయ ఈఓ సూర్యప్రకాశరావు వివరణకు ప్రయత్నించగా స్పందించలేదు.

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం


దుమ్ముగూడెం: సమావేశంలో మాట్లాడుతున్న అన్నె సత్యనారాయణమూర్తి

దుమ్ముగూడెం: మండలంలోని గంగోలు వీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు జరిగే బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి కోరారు. గురువారం లక్ష్మీనగరం బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా నేడు జరుగనున్న దుమ్ముగూడెం, భద్రాచలం, చర్ల మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు, మహబూబాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రేసు లక్ష్మి, మండల కార్యదర్శి కణితి రాముడు, నాయకులు జానిపాషా, దామెర్ల శ్రీనివాసరావు, కొత్తూరు సీతారామరావు, అల్లాడి వెంకట్, పోడియం సుబ్బారావు, కొండపల్లి నరేంద్ర, ఆకుల అనిల్, నోముల రామిరెడ్డి, పిలక నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు బీజేపీ సమావేశం..

ములకలపల్లి: ఖమ్మంలో రేపు (13వ తేదీన) నిర్వహించనున్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బూత్‌స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని స్టేట్ కౌన్సిల్ మెంబర్, ములకలపల్లి ఇన్‌చార్జ్ కొలికపోగు ముసలయ్య పిలుపునిచ్చారు. ములకలపల్లిలో గురువారం నిర్వహించిన పార్టీ మండలస్థాయి బూత్‌కమిటీ అధ్యక్షుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు విజయానికి ప్రతీఒక్కరూ శక్తి వంచనలేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు, బీజేపీ మండల అద్యక్షుడు అనుమల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పెండ్యాల అప్పారావు, ఓబీసీ మోర్చా అద్యక్షుడు భానుతేజ, నారాయణ, సత్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు


క్షతగాత్రులను 108 వాహనంలో తరలిస్తున్న దృశ్యం

కరకగూడెం: రోడ్డు ప్రమాదంలో ఓ ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించి ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. పినపాక మండలం తోగ్గుడెం గ్రామానికి చెందిన పూనెం వెంకటేష్ తుమ్మలగూడెం నుంచి మణుగూరు వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఇదే క్రమంలో జాన్డీయర్ షోరూం మెకానిక్ సచ్చు రామారావు మణుగూరు నుంచి కరకగూడెం వైపు వస్తున్నారు. వీరికివురు బంగారుగూడెం గ్రామ మూలమలుపు వద్దకు ఒకరినొకరు ఢీకొట్టారు. దీంతో వెంకటేష్ తలకు బలంగా గాయమవగా.. రామారావుకు స్వల్పంగా గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను 108 అంబులెన్సు ద్వారా కరకగూడెం పీహెచ్సీకి తరలించారు. ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం సిబ్బంది వారిని మణుగూరు 100 పడకల ఆస్పత్రికి రిఫర్ చేశారు.

ఓటుతోనే సమసమాజ స్థాపన


కరకగూడెం: వృద్ధురాలికి ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్

కరకగూడెం: ఓటుతోనే సమసమాజ స్థాపన సాధ్యమని కరకగూడెం తహసీల్దార్ నాగప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం 'మీ తహసీల్దార్ మీ ఇంటికి' అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పద్మాపురం గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించారు. ఓటు ప్రాముఖ్యతను తెలియజేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు

సాక్షి ఎఫెక్ట్..

అశ్వారావుపేటరూరల్: మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు ఎట్టకేలకు సౌకర్యాలను కల్పించారు. గురువారం ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు లేకపోవడంపై 'సాక్షి' దినపత్రికలో 'అల్లాడిపోతున్న ఉపాధి కూలీలు'అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఈ మేరకు మండంలోని కోయరంగాపురం, వడ్డెర రంగాపురం, అల్లిగూడెం, పేరాయిగూడెం, గాండ్లగూడెంతో పాటు పలు గ్రామపంచాయితీల్లో ఉపాధి పనులు చేస్తున్న పని ప్రదేశాల్లో కూలీలకు అశ్వారావుపేట ఈజీఎస్ ఏపీఓ నరేష్ ఆధ్వర్యంలో తాగునీరు, టెంట్లు (షెడ్ నెట్), ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించారు. కాగా పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించడం పట్ల కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


పని ప్రదేశంలో అధికారులు ఏర్పాటు చేసిన టెంటు..

ఆలయంలో పోటెత్తిన భక్తులు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారిని గురువారం భక్తులు భారీగా దర్శించుకున్నారు. అమ్మవారి జాతర ఈ నెల 6వ తారీకు ప్రారంభమై అయిదు రోజులు పాటు వైభవంగా జరిగి బుధవారంతో ముగిసింది. జాతర ముగిసిన తర్వాత కూడా అమ్మ వారిని సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకున్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి, దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది అమ్మ వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పలు పార్టీలు, కుల సంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే అని, దళితులు, మహిళల అభ్యుతికి ఆయన చేసిన కృషి అనిర్వచనీయం అని కొనియాడారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీల, సంఘాల నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


భద్రాచలం(భద్రాచలంటౌన్): పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్


అశ్వారావుపేట: నివాళులర్పిస్తున్న నాయకులు


భద్రాచలం(భద్రాచలంటౌన్): పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


అశ్వారావుపేట(ములకలపల్లి): పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు


బూర్గంపాడు: పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్మికులు


చర్లరూరల్: జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు..


అశ్వాపురం: నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు


దమ్మపేట: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జీసీసీ కార్మికులు